ChimataMusic.com

# మంచిని సమాధి చేస్తారా...

**చిత్రం: నేరం నాది కాదు ఆకలిది (1976)**

**పాడినవారు: S P బాలు**

**గీత రచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

మంచిని సమాధి చేస్తారా??

ఇది మనుషులు చేసే పని యేనా??

మనలో పాపం చేయనివాడు.. ఎవడో చెప్పండి..

ఏ దోషం లేని వాడు.. ఎవడో చూపండి!!

మంచిని సమాధి చేస్తారా??

ఇది మనుషులు చేసే పని యేనా??

మనలో పాపం చేయనివాడు.. ఎవడో చెప్పండి..

ఏ దోషం లేని వాడు.. ఎవడో చూపండి!!

**చరణం 1:**

కత్తితో ఛేదించనిది కరుణతో ఛేదించాలి..

కక్షతో కానిదీ క్షమాభిక్షతో సాధించాలి..

తెలిసీ తెలియక కాలు జారితే.. ఏ ఏ..

తెలిసీ తెలియక కాలు జారితే.. చేయూతనిచ్చి నిలపాలీ!!

మనలో కాలు జారని వారు.. ఎవరో చెప్పండి..

లోపాలు లేని వారు.. ఎవరో చూపండి!!

మంచిని సమాధి చేస్తారా??

ఇది మనుషులు చేసే పని యేనా??

మనలో పాపం చేయనివాడు.. ఎవడో చెప్పండి..

ఏ దోషం లేని వాడు.. ఎవడో చూపండి!!!

## చరణం 2:

గుడులలో లింగాలను మింగే బడా భక్తులు కొందరు..

ముసుగులో మోసాలు చేసే మహా వ్యక్తులు కొందరు..

ఆకలి తీరక నేరం చేసే.. ఏ ఏ..

ఆకలి తీరక నేరం చేసే.. అభాగ్య జీవులు కొందరూ!!

మనలో నేరం చేయని వాడు.. ఎవడో చెప్పండి

ఏ దోషం లేని వాడు.. ఎవడో చూపండి!!

మంచిని సమాధి చేస్తారా??

ఇది మనుషులు చేసే పని యేనా??

మనలో పాపం చేయనివాడు.. ఎవడో చెప్పండి..

ఏ దోషం లేని వాడు.. ఎవడో చూపండి!!

## చరణం 3:

తప్పు చేసిన ఈ దోషిని ఇప్పుడే శిక్షించాలి..

మరపురాని గుణపాఠం పదిమందిలో నేర్పించాలి..

హ హ.. ఐతే..

ఎన్నడు పాపం చేయని వాడు.. ఊ ఊ..
ఎన్నడు పాపం చేయని వాడు.. ముందుగ రాయి విసరాలి!!

మీలో పాపం చేయని వాడే.. ఆ రాయి విసరాలి
ఏ లోపం లేని వాడే.. ఆ శిక్ష విధించాలి!!

మంచిని సమాధి చేస్తారా??
ఇది మనుషులు చేసే పని యేనా??
మనలో పాపం చేయనివాడు.. ఎవడో చెప్పండి..
ఏ దోషం లేని వాడు.. ఎవడో చూపండి!!